జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 24 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



# టిజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- 426 మంది విద్యార్థులు గైర్ హాజరు
- 96.71 శాతం విద్యార్థులు హాజరు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి:** విద్యా సంవత్సరం 2025 - 26కు గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకులాలలో 5 వ తరగతిలో ప్రవేశానికి, అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాలలో 6,7, 8,9 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన టిజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన టిజి సెట్ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారు.

# పది విద్యార్థులపై.. కార్పొరేట్ కన్ను



- పరీక్షలు రాయకముందే అనధికార అడ్మిషన్లు
- తమ కళాశాలలోనే చేర్పించాలంటూ ఫోన్ల ద్వారా ఒత్తిడి
- రంగు.. రంగు బ్రోచర్లతో పిఆర్ఓల మాయాజాలం
- నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల వల
- ముందే చేర్పిస్తే రాయితీలు ఇస్తామంటూ హామీ
- విద్యావ్యవస్థ నియమాలకు తూట్లు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు





*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*
పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులు గత నెల రోజుల నుంచి కార్పొరేట్ విద్యావ్యవస్థల మాయాజాలంలో పడి తమ పిల్లల భవిష్యత్తు కోసం తలలు పట్టుకుంటున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలైన పలు ప్రముఖ కళాశాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల ను కలసి ఇంటర్ లో మంచి మార్కులు రావాలంటే మీ పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలంటే తప్పనిసరిగా మా కళాశాలలోనే చేర్పించాలని రంగురంగు బ్రోచర్లతో అందమైన వలను ఏరవేస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే ఈ తరహా కార్పొరేట్ మోసాలకు సామాన్య తల్లిదండ్రులు బలి అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థుల పై జరుగుతున్న మాయాజాలంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.

వివరాలు6లో..

# ఆరాధనతో శక్తి, ధైర్యం,బలం చేకూరుతుంది

- మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి
- భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట,నిజరూప దర్శనం
- పాల్గొన్న ఎంపీ రఘువీర్,ఎమ్మెల్యే జైవీర్,ఎమ్మెల్సీ కోటిరెడ్డి
- స్వామివారిని దర్శించుకున్న 15,000 మంది భక్తులు



**హాలియా,ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి )** ఆంజనేయ స్వామి ఆరాధనతో ప్రతి ఒక్కరిలో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుందని, వారు రామునికి శిష్యునిగా వజ్ర సంకల్ప బలం కలిగిన వ్యక్తిగా ప్రత్యేకతను చాటుకున్నారని మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు.ఆదివారం హాలియాలోని శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, స్వామివారి నిజరూప దర్శనం కార్యక్రమంలో పాల్గొని

# ఘనంగా మహా కుంభాభిషేకం..



- సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ

## నూతన దంపతులకు మంత్రి తుమ్మల ఆశీర్వాదం





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోదాడ 17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, జ్యోతి దంపతుల ప్రధమ కుమారుడు అఖిల్, నిరుప దంపతులను ఆశీర్వదించారు. కాగా వారి వివాహం ఈనెల 20వ తారీకు రాత్రి 8 గంటలకు కోదాడ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. కౌన్సిలర్ హనుమంతరావు ఆహ్వానం మేరకు ఆదివారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసానికి విచ్చేసి నూతన దంపతులు అఖిల్ నిరుపలను అక్షింతలు వేసి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, మల్లికార్జున్,హరిప్రసాద్, దండా వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, భూపతి రెడ్డి, అశోక్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి లో ప్రత్యేక పూజలు



**నకిరేకల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని సాహెబ్ గూడెం లో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ గుడిలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ అమ్మ వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మట్టిపల్లి కవిత, వీరెంధర్, మాజీ ఎంపీటీసీ వీరార్జున్ రెడ్డి, భూపతి వెంకటనారాయణ, చింతల శ్రీను, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దు

### కోదాడలో ఉచిత లివర్ క్యాంప్ ప్రారంభం

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ మట్టా రాకేష్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాంపు కార్యక్రమంలో వారు పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఈ ఆర్ సి పి సౌకర్యం తో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఓపి 5000 రూపాయల విలువ చేసే ఫైబ్రో స్కాన్, రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ మట్టా రాకేష్ కేర్ డయాగ్నస్టిక్ నిర్వాహకులను పలువురు అభినందించారు.

# కనుల పండువగా శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

### - కనుల పండువగా శాంతికళ్యాణం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో గల శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహం లో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చొని ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, గౌరవా అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయాలి : జన విజ్ఞాన వేదిక



**నకిరేకల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం చట్టం చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు నహ మైనారిటీ గురుకుల కళాశాలలో సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర గూర్చి ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో ఉన్న భయాలు మూఢనమ్మకాలను తొలగించుటకు సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసి, వివరించారు. మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని ఎన్నో యుగాల నుంచి వస్తున్న మార్పులు అన్నిటికీ కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి రంగంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని నల్లగొండ జిల్లా జె వి వి అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగ ప్రకారం మానవత విలువలు పెంపొందించడానికి మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయడమే ఏకైక మార్గమని అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయాలని జేవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జె వి వి జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య, కళాశాల ఇంచార్జ్ నాగకళ్యాణి, కోటేశ్వరి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సమస్యలుపరిష్కరించాలంటూ మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందజేత

### మంత్రి తుమ్మల దృష్టికి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కోదాడకు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్లో ఉన్న డి ఏలు, పిఆర్సి, ఆరోగ్య భద్రత పథకం అమలు చేయాలని, విశ్రాంత ఉద్యోగుల సంఘం కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా మార్చ్ లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పెన్షనర్ల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు రావాల్సిందిగా కోరినారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి తుమ్మల వీలైనంత తొందరలో పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు. రాంబాబు,కోదాడ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

**- జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య భవన నిర్మాణానికి కృషి చేస్తా**

**- త్వరలోనే జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం**

**- ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు**



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్ర భాగాన నిలుస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ పదవుల నియామకం కొరకు ఆర్యవైశ్య సంఘం కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామ, మండల స్థాయిలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు చురుకుగా పని చేసే వారిని జిల్లా కార్యవర్గంలో చోటు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గాన్ని పూర్తి చేసుకొని త్వరలోనే సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కమిటీ చేత ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధి జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, సంయుక్త కార్యదర్శి అశోక్, యూత్ అధ్యక్షుడు బొమ్మిడి అశోక్, మాజీ అధ్యక్షుడు అనంత రాములు, మాజీ కార్యదర్శి బండారు రాజా, కుక్కడపు బాబు, సత్యనారాయణ, జగని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్

**- భార్య మృతి, తీవ్ర గాయాలతో భర్త కోమా లోకి, పలువురికి గాయాలు**










**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి బైపాస్ లో అద్దంకి – నార్కట్ పల్లి రహదారిపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ను ట్రావెల్స్ బస్సు వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ఒకరు ఒకరికి అక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలతో మరొకరు కోమలోకి వెళ్ళగా, పలువురు గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. ఒకటవ పట్టణ ఎస్ఐ బి. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండాకు చెందిన నునావత్ సైదా తన సొంత ట్రాక్టర్లో భార్య సునీత (38) ని ఎక్కించుకొని సూర్యాపేట జిల్లా జటావత్ తండాలో బొడ్రాయి పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్లేందుకు తెల్లవారుజామున బయలుదేరి నార్కట్పల్లి అద్దంకి రహదారిపై వెళ్తుండగా మద్రాస్ కేఫ్ సమీపంలో హైదరాబాద్ నుండి అద్దంకి వైపు వెళ్తున్న వెగా ట్రావెల్స్ కు చెందిన బస్సు అతివేగంగా ట్రాక్టర్ను బలంగా ఢీకొట్టడం తోపాటు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ట్రాలీలో కూర్చున్న సునీత కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయింది కాగా సైదా తలకు తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలోకి వెళ్లిపోయాడు. గిద్దలూరు కు చెందిన శివరామకృష్ణకు రెండు కాళ్లకు తీవ్రమైన దెబ్బలు తగలగా, తోటపల్లి నాగచరిత్ తోపాటు మరో పదిమంది గాయాల పాలయ్యారు. పోలీసులు మృతురాలను క్షతగాత్రులను హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి, అక్కడినుండి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదులో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణమైన క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు బాధితులు తెలిపారు. మృతురాలి కుమార్తె నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు బస్సును అజాగ్రత్తగా అతివేగంగా నడిపిన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం కు కూరాకుల రెడ్డి శేఖర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.


# నేడు విద్యుత్ కు అంతరాయం



**మోతె ఫిబ్రవరి 23 ( ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని మామిళ్ళ గూడెం సబ్ స్టేషన్ నందు మోతె టౌన్ ఫీడర్ ఉదయం 5:30 గం నుంచి మధ్యాహ్నం12:00 లోపు వరకు 11 కెవి లైన్ల కింద కరెంట్ తీగలకు అంతరాయం కలిగిస్తున్న చెట్లు తొలగించడం వల్ల కరెంటు నిలిపివేయడం జరుగుతుంది. అలాగే ఉర్లుగొండ సబ్ స్టేషన్ పరిధిలోని సర్వారం, ఉర్లుగొండ పరిసర ప్రాంత నియోదారులకు 11 కెవి లైన్ల కింద చెట్లకు తొలగింపు వలన ఉర్లుగొండ ఫీడర్ను ఉదయం 9:00 గం నుండి మధ్యాహ్నం12:00 గం వరకు కరెంట్ నిలిపివేడెం జరుగుతుంది కాబట్టి వినియోగదారులు గమనించగలరని మోతే మండల ఏఈ శాంతి అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి





**అడ్డగూడూర్ ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లాఅడ్డగూడూరు మండలంలోరఘురామ గార్డెన్స్ లో చౌల్లరామారం గ్రామానికి చెందిన పోగుల నర్సిరెడ్డి చిన్న కుమారుడు పోగుల వెంకటేశ్వర్ రెడ్డి– అశ్విత వివాహ వేడుకల్లో పాల్గొని, అనంతరం మండల కేంద్రంలో ని ఎమ్మార్ గార్డెన్స్ లో లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన అక్కెనపల్లి నర్సయ్య, పారిజాత ల కుమార్తె శ్రావణి వెంకటేష్ ల వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య, ఖమ్మంపాటి సోమన్న ,అనంతుల దేవంజి, అల్లం వెంకన్న, బెల్లంకొండ యాదయ్య, చింతల శ్రీనివాస్, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ లేదు తొక్క లేదు

**ఫ్రీ చికన్ అనగానే ఎగబడి తిన్న వందలాది జనం**







యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని భువనగిరి పట్టణం లో,అస్మా పోల్ట్రీ చికెన్ నిర్వాహకులు సయ్యద్ ఆమెర్ మరియు స్పైస్ హోటల్ నిర్వాహకులు ఎండీ జహీర్ ఆధ్వర్యంలో ఫ్రీ చికెన్ ఉచితం,ఉచితంగా బిర్యానీ అంటూ ఎనౌన్స్ చేశారు. వ్యాపారులు.ఎంత మంది వచ్చినా బిర్యానీ పెడతాం. ఎంత మంది అయినా రావొచ్చు.అందరికీ బిర్యానీ మరియు చికెన్ ఫ్రై ఉంది అంటూ,ప్రకటించారు కొందరు వ్యాపారులు.అంతే జనం ఎగబడ్డారు.వేలాది మంది ఇస్లాంపూర మసీద్ ఎదురుగ తరలి వచ్చారు.కోడి కూర చికెన్ బిర్యానీ చికెన్ ఫ్రై ని ఆరగించారు.జంట్స్ అని లేడీస్ అని లేదు.అందరూ క్యూ కట్టారు.గంటల తరబడి క్యూలో ఉండి మరి చికెన్ ప్లేట్లు తీసుకొని బిర్యానీ కోసం ఎగబడటంతో స్వల్పంగా తొక్కిసలాట జరిగింది. అయినా తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయపెడుతోంది.బర్డ్ ఫ్లూ భయంతో,జనం చికెన్ తినటమేమానేశారు.. సారీ.. సారీ కొనుక్కుని తినటం మానేశారు.అదే ఫ్రీ అంటే బర్డ్ ఫ్లూ లేదూతొక్కా లేదు ఎగబడి.ఇరగబడి మరీ తినేశారు.అవును.బర్డ్ ఫ్లూనా తొక్కనా అంటూ జనం వందలాదిగా వేలాదిగా తరలి వచ్చారు.ఫ్రీగా పెట్టిన చికెన్ కొరికి కొరికి తినేశారు. బిర్యానీని ఎంజాయ్ చేశారు. చికెన్ పీసులను నిమిలి నమిలి మింగేశారు.నిజం బర్డ్ ఫ్లూ ఉన్నా కూడా వీళ్ల దెబ్బకు అది చచ్చి ఉంటుంది అంటూ పబ్లిక్ సెటైర్లు వేసుకోవటం విశేషం.

# శివరాత్రికి ముస్తాబవుతున్న దేవాలయాలు

## వాడపల్లి సంగమ క్షేత్రం, బౌద్ధం పాడు లోని పంచాయతన ఆలయాలు







**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23,( ప్రజాజ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంట బౌద్ధంపాడు లో ఉన్న శివ పంచాయతన ఆలయాలు, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శివాలయాలను అధికారుల పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కృష్ణ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు.

**శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి ప్రాశస్త్యం :-**

దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద కృష్ణ-మూసీ ( ముచుకుంద ) నదుల సంగమ క్షేత్రం గా విరాజిల్లుతున్న వాడపల్లి ఆలయాలకు ఎంతో పురాణ ప్రాశస్తం ఉంది. పూర్వం అగస్త్య మహాముని లోక కళ్యాణార్థం శివ కేశవుల ప్రతిమలను కావడిలో ధరించి భూప్రదక్షిణ చేస్తూ ఒకానొక సాయంత్రం ఈ క్షేత్రంలో సంధ్యావందనం చేసేందుకు విశ్రమించారు. పూజ అనంతరం తిరిగి కావడి తీసుకునేందుకు ప్రయత్నించగా అవి ఎంతకు పైకి లేవకపోగా శివ కేశవులమైన తాము ఈ క్షేత్రంలోనే ఉండి ప్రజలను కాపాడుతామని తమకు ఆలయాలు నిర్మించవలసిందిగా ఆకాశవాణి వినిపించడంతో దైవాజ్ఞ మేరకు అగస్త్య మహాముని తూర్పు దిక్కున శివునికి ప్రత్యేకగా శ్రీ మీనాక్షి అగస్తీశ్వర స్వామి, ఉత్తరం వైపు కేశవరెడ్డి ప్రత్యేకత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను ప్రతిష్టించారని పురాణ కథనం.

**నేటికీ దర్శనమిస్తున్న స్వామివార్ల మహత్యం:-**

శివ కేశవుల ఆలయాలలో నేటికీ స్వామి వారి మహత్యం కన్నులకు కట్టినట్లుగా దర్శనమిస్తుండటం భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. శివాలయంలోని గర్భగుడిలోని శివలింగం పై భాగం వేళ్లతో పెకిలించినట్లు ఉండగా అందులో సర్వకాలమునందు నీళ్లు ఉద్భవిస్తుండటం నేటికీ చూడవచ్చు దేనికి ఒక పురాణ గాథ ప్రచారంలో ఉంది . పూర్వం ఒకానొక రోజు వేటగాడు పావురాన్ని వెంటాడుతుండగా అది ప్రాణభయంతో శివాలయంలోనికి చొరబడి శివున్ని ఆశ్రయించింది. శివుడు అభయమిచ్చాడు. ఇంతలో శివాలయం లోకి వచ్చిన బోయవాడిని చూసి శివుడు పావురాన్ని సంహరించవద్దని దానికి బదులుగా తన మాంసం తీసుకోవాలని కోరగా వేటగాడు శివుడి తలను పగిలించడంతో ఆ చేతి వేళ్ళు గుర్తులుగా పడ్డాయని అందులోనుండి నిత్యం నీరు ఉద్భవిస్తుందని పురాణ కథనం. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కూడా స్వామివారి మూలవిరాట్ ఎదురుగా ఉన్న దీపపు స్తంభంలో స్వామివారి నాసికకు ఎదురుగా ఉన్న దీపం కదులుతూ ఉండగా, కింది వైపున ఉన్న దీపం నిచ్చలంగా ఉంటుంది. స్వామివారి ఉచ్ఛ్వాస, నిచ్వాసలకు గుర్తుగా దీపం కదులుతూ ఉంటుందని పండితులు చెబుతారు. ఈ అద్భుతం నేటికీ కనులకు దర్శనమిస్తుండటం గమనించవచ్చు. ఇంతటి పురాణ ప్రాశస్తం కల వాడపల్లి క్షేత్రానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి పర్వదినాలలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**అడవిదేవులపల్లి పంచాయతన ఆలయాల విశిష్టత :-**


అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంబడి ఉన్న పంచాయతన ఆలయాల విశిష్టత ప్రసిద్ధిగాంచింది. అగస్త్య మహాముని కరకమలముల చే ఇక్కడ శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, పార్వతి దేవి, సూర్య దేవాలయం ఒకే ప్రాంగణంలో నిర్మించబడ్డాయి. తెలుగు రాష్ట్రాలలో అరసవెల్లి తర్వాత సూర్యదేవాలయం కలిగిన ఏకైక ప్రాంతం ఇక్కడ ఉంది. ఒకప్పుడు బౌద్ధులకు



ఆరామంగా విరాజిల్లిన ఇక్కడకి ప్రతి పర్వదినంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకుంటారు. ఈ రెండు క్షేత్రాలకు చేరుకునేందుకు బస్సు,రైలు మార్గాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సౌకర్యాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

## టిజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- 426 మంది విద్యార్థులు గైర్ హాజరు
- 96.71 శాతం విద్యార్థులు హాజరు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రజా జ్యోతి ప్రతినిధి:** విద్యా సంవత్సరం 2025 - 26కు గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకులాలలో 5 వ తరగతిలో ప్రవేశానికి, అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాలలో 6,7, 8,9 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన టిజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిన ట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన టిజి సెట్ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 12929 మంది విద్యార్థులను కేటాయించగా, పరీక్షకు 12,503 మంది విద్యార్థులు హాజరయ్యారని, 426 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు. 96.71 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## సామాజిక వికాసానికి సేవాలాల్ కృషి...

### - నల్లగొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

### హాలియాలో ఘనంగా సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలు






**హాలియా,ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి)** గిరిజనుల సామాజిక వికాసానికి సంత సేవాలాల్ కృషి ఎనలేనిదని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. సంతు సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం హాలియాలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన గురువులు భోగ్ బండార్ చేపట్టారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఉద్ధరణ కోసం సంత్ సేవాలాల్ కృషి చేశారని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో గిరిజన సోదరులు ఐక్యతతో నడవాలన్నారు.సంత్ సేవాలాల్ సామాజిక ఆలోచనలతోనే గిరిజనులకు మరింత గుర్తింపు తెచ్చారని ఆయన స్ఫూర్తితో గిరిజనులు ముందుకు సాగాలని కోరారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ గత యాభై ఏళ్లుగా గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు మాట్లాడుతూ నియోజకవర్గంలో గిరిజనుల సంస్కృతి కళ్ళకు అద్దం పట్టినట్లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గిరిజనుడు సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆల్ ఇండియా బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ రాష్ట్ర నాయకులు ఆంగోతు భగవాన్ నాయక్ మాజీ ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్, బాబురావు నాయక్ శంకర్ నాయక్,స్కైలాబ్ నాయక్,కేతావత్ బిక్షా నాయక్,రవికుమార్ నాయక్,శంకర్ నాయక్,పాండు నాయక్,సర్దార్ నాయక్ పలువురు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆరాధనతో శక్తి, ధైర్యం,బలం చేకూరుతుంది

**మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**
**భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట,నిజరూప దర్శనం**
**పాల్గొన్న ఎంపీ రఘువీర్,ఎమ్మెల్యే జైవీర్,ఎమ్మెల్సీ కోటిరెడ్డి**
**స్వామివారిని దర్శించుకున్న 15,000 మంది భక్తులు**







**హాలియా,ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి )** ఆంజనేయ స్వామి ఆరాధనతో ప్రతి ఒక్కరిలో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుందని, వారు రామునికి శిష్యునిగా వజ్ర సంకల్ప బలం కలిగిన వ్యక్తిగా ప్రత్యేకతను చాటుకున్నారని మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు.ఆదివారం హాలియాలోని శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, స్వామివారి నిజరూప దర్శనం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ తాను 15 సంవత్సరాల వయసులోనే ఆంజనేయ దండకం చదివే వాడినని చెట్లు,పొదల్ల నుంచి నడుచుకుంటూ అనుమల వెళ్ళేటప్పుడు అర్ధరాత్రి కూడా స్వామివారికి మొక్కి ధైర్యం తెచ్చుకొని వెళ్లే వాడిననీ తన పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు.ఆనాడు ఒక గుడిసె ఇక్కడ లేదని ఎడమ కాలువ తవ్వకాలలో ఆంజనేయ స్వామి విగ్రహం లభ్యమైతే స్వామిని ఎండలో, తర్వాత చెట్టు కింద, అటు తర్వాత ప్లాట్ ఫామ్ ఉన్న నాటి నుంచి పట్టణం దినదినాభివృద్ధి చెంది ఒక్క ఇల్లు లేని స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు ఎదిగిన మాదిరిగానే ఆంజనేయస్వామికి కూడా ఆ స్థాయిలోనే ఆరు నెలల్లోనే గుడిని నిర్మించడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికత ద్వారానే మనస్పర్ధలు లేకుండా మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందన్నారు.నంది వెలుగు బాలాజీ గురుకుల్ స్వామి, రేపల్లె,సపతి ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, సంప్రోక్షణ నిర్వహించి అనంతరం స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కలగజేశారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి స్వామి వారిని దర్శించుకుని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతిథులను, ప్రధాన దాతలను ఆలయ పాలక మండలి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ ఉపాసకుడు ఎం.ఎస్ రామారావు మనవడు డాక్టర్ శ్రీనివాస్ స్వామి హనుమాన్ చాలీసా గురించి వివరించారు. భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలక మండలి క్యూ లైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పించారు.అదేవిధంగా వచ్చిన భక్తులకు సుమారు 15000 మంది అన్న ప్రసాదం స్వీకరించి వెళ్లారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో డప్పు వాయిద్యాలు,కోలాటాల నడుమ స్వామి వారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావు, వ్యాపారవేత్త చిట్టిపోలు యాదగిరి, ప్రముఖులు కాకునూరి నారాయణ గౌడ్,మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి,ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,కుందూరు వెంకటరెడ్డి,చింతల చంద్రారెడ్డి, మన్యం రంజిత్ యాదవ్,రంగా శ్రీకర్,నకిరేకంటి రామ్మూర్తి,సోమ నరసయ్య,అల్లంపల్లి నరసింహ, విరిగినేని రామ్ రహీం,పేలపూడి బాలకృష్ణ,గౌని రాజ రమేష్ యాదవ్,వీరమల్ల శ్రీనివాస్, కుకడపు రమేష్,మహేందర్, కార్యదర్శి వర్గాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న,వెంపటి శ్రీనివాస్,నిమ్మల లక్ష్మారెడ్డి , కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి,చెన్ను వెంకటనారాయణ రెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,మంద నరేందర్ రెడ్డి,జూపల్లి శ్రీనివాస్,నేర్మటి వెంకటరెడ్డి, వీరమల్ల కృష్ణయ్య,తరి రాము, నులక వెంకట్రెడ్డి,కోమ్మనబోయిన చంద్రశేఖర్,సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ,మిట్టపల్లి శ్రీనివాస్,బందిలి పెద్ద సైదులు, చెన్నయ్య,మంచుకొండ శ్రీనివాస్, రాజు,గోవిందు,బాలరాజు,పాండు నాయక్,మధు,భాస్కర్ రెడ్డి,బచ్చు వెంకన్న,శ్రీనివాస్, పూజారులు రమణ శర్మ,మురళీ శర్మ, వెంకటాచార్యులు, భీష్మాచారి ఆంజనేయ స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెసిబిల నిర్వహణకు సహకరించాలి



**వలిగొండ,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి న్యూస్)**:మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జెసిబి ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె మైసయ్య గౌడ్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిబి యూనియన్ అధ్యక్షులు బొడిగె మైసయ్య గౌడ్ మాట్లాడుతూ ధరల పెంపుదల కొరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 35 జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించామని, ఆయిల్, డిజిల్ ధరలు పెరగడంతో రోజంతా పనిచేసిన గాని గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేక ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని తీర్చలేక జెసిబిలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జెసిబి యూనియన్ అసోసియేషన్ తీర్మానం చేసి ధరలు పెంచినందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గంధమల్ల నరేష్, కోశాధికారి కొల్లూరి నరేష్, మల్గ బాలరాజ్, మన్యం ప్రకాష్ రెడ్డి, కల్కూరి నరేష్, బుంగ లక్ష్మయ్య, రవ్వ నరేందర్, పడిగం లింగస్వామి, వరికుప్పల నరసింహ, రాజు, జట్ట సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు.




## పిల్లి రామరాజ్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు

**రామన్నపేట ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,నల్గొండ నియోజక వర్గ కంటేస్టేడ్ ఎంఎల్ఏ పిల్లి రామరాజు యాదవ్ ని బీజేపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రామన్నపేట మండల కార్యదర్శి బాత్క నరేష్ యాదవ్, బైకాని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ యాదవ్,రేపాక లింగస్వామి , రెపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



## చికెన్ ఎగ్స్ మేళ... బర్డ్ ఫ్లూ లేదని పంపిణీ



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ):** నార్కట్పల్లి చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చికెన్ ఎగ్ మేళ నిర్వహించి ప్రజలకు చికెన్ 65 బాయిల్డ్ ఎగ్స్ పంపిణీ చేశారు. బర్డ్ ఫ్లూ అనే ది కోళ్లు లోవ్యాపించలేదని కొంతమంది పుకార్ల వలన చికెన్ అమ్మకాలు ఘోరంగా తగ్గాయని, ప్రజలలో బర్డ్ ఫ్లూ పై అవగాహన కల్పించడానికి చికెన్ మేళ నిర్వహించినట్లు నార్కట్పల్లి పట్టణ చికెన్ షాప్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏళ్ల వెంకన్న యాదవ్ తెలిపారు. బర్డ్ ఫ్లూ అనేది తెలంగాణలో లేదని సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం కావడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, దీనిపై అనుమానాలు పోగొట్టడానికి వేల మందికి చికెన్ ఫ్రై చేసి బాయిల్డ్ ఎగ్ పంపిణీ చేశామన్నారు. కొన్ని ప్రాంతాలలో కోళ్లకు వివిధ రోగాలు వచ్చి చనిపోవడంతో బర్డ్ ఫ్లూ అని ప్రచారం చేస్తూ కోళ్ల వ్యాపారాలు దెబ్బతీస్తున్నారు అన్నారు. ఆదివారం కూడా ప్రజలు నిర్భయంగా చికెన్ తినవచ్చుని, ఎటువంటి భయపడాల్సిన అవసరం లేదని అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, 13వ వార్డు మాజీ సభ్యులు మట్టి పెల్లి శ్రీనివాస్ యాదవ్, నార్కట్పల్లి పట్టణ యూత్అధ్యక్షులు మేడ బోయిన నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ నెల్లూరు దుర్గాప్రసాద్**




**గరిడేపల్లి,ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ నెల్లూరు దుర్గాప్రసాద్ అన్నారు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎంశ్రీ మోడల్ స్కూల్ 12 వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనా న్నరు.గురువులు,సమాజం పట్ల మంచి వైఖరి కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మెమెంటో అందచేశారు. ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ చదువుపై దృష్టి సారించి జీవితంలో స్థిరపడే విధంగా మేధాశక్తిని ఉపయోగించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉండి చదువుకున్న పాఠశాలకు విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకున్న రావాలన్నారు.మీ లక్ష్యాన్ని అందుకోవాలని ఆశీర్వదించారు.క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులం దరికీ బహుమతులను అందజేశారు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పార్టీ సమావేశంలో విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను మిత్రులతో పంచుకుంటూ చదువు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కళాశాల పేరును నిలబెడతమన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు,సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# పది విద్యార్థులపై..
# "కార్పొరేట్ కన్ను"..!

- పరీక్షలు రాయకముందే అనధికార అడ్మిషన్లు
- తమ కళాశాలలోనే చేర్పించాలంటూ ఫోన్ల ద్వారా ఒత్తిడి
- రంగు.. రంగు బ్రోచర్లతో పిఆర్ఓల మాయాజాలం
- నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల వల
- ముందే చేర్పిస్తే రాయితీలు ఇస్తామంటూ హామీ
- విద్యావ్యవస్థ నియమాలకు తూట్లు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులు గత నెల రోజుల నుంచి కార్పొరేట్ విద్యావ్యవస్థల మాయాజాలంలో పడి తమ పిల్లల భవిష్యత్తు కోసం తలలు పట్టుకుంటున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలైన పలు ప్రముఖ కళాశాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల ను కలసి ఇంటర్ లో మంచి మార్కులు రావాలంటే మీ పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలంటే తప్పనిసరిగా మా కళాశాలలోనే చేర్పించాలని రంగురంగు బ్రోచర్లతో అందమైన వలను ఏరవేస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే ఈ తరహా కార్పొరేట్ మోసాలకు సామాన్య తల్లిదండ్రులు బలి అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పదవతరగతి విద్యార్థుల పై జరుగుతున్న మాయాజాలంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.

**అన్ని వసతులు మా వద్దే ఉన్నాయని...**

కార్పొరేట్ కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని ప్రత్యేకమైన హాస్టల్ వసతితో పాటు అధునాతన ఉత్తమ బోధన సిద్ధాంతం ఏసీ తరగతులు, చదువుతోపాటు ఉన్నత విద్యకు ఒక విద్యార్థికి అందించవలసిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని అవే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థులను రాణించే బాధ్యత మా కళాశాలది అంటూ కోరుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలు తల్లిదండ్రుల వివరాలన్నీ పదవ తరగతి స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా సేకరించి అలాగే మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులను కూడా పిఆర్ఓల ద్వారా సంప్రదిస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వందల పాఠశాలలు ఉన్నాయి. వేల మంది విద్యార్థుల వివరాలు సేకరించి వారిలో బాగా చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు వలవేస్తూ వారిని మా కళాశాలలో ఉంచాలని తగ్గ పారిదోషకం ఇస్తామంటూ, నజరాణాలు మీకు దక్కుతాయని ఆశ చూపుతున్నారు. గ్రామాల్లో ర్యాంకులు సాధించే విద్యార్థులను పట్టుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**విద్యా వ్యవస్థ నియమాలకు తూట్లు..**

కార్పొరేట్ కళాశాల వ్యవస్థలు విద్యా వ్యవస్థ నియమాలను తుంగలో తొక్కుతున్నాయి. సాధారణంగా పదవ తరగతి పరీక్షలు అయిన తరువాత ఫలితాల అనంతరం ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించాలి. ఆ నియమాలను గాలికి వదిలి వేసి ఇంకా 4 నెలల సమయం ఉండగానే అడ్మిషన్లు ప్రారంభిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించే పనిలో పడి పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుపై కార్పొరేట్ కబంధ హస్తాల మధ్య నలిపివేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇప్పుడు మాత్రం కళాశాలలో ప్రత్యేక వసతులు ఉన్నాయని హాస్టల్ గదులు బాగున్నాయని చెబుతారు. కానీ వాస్తవ పరిస్థితుల్లో హాస్టల్లో విద్యార్థినులుకు ఎటువంటి వస్తువులు లేవని, బాత్రూములు కూడా సరిగా లేవని మహిళా కమిషన్ లే తెలుపుతున్న ఏమి చేయలేని తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యా వ్యవస్థలతో పోటీ పడలేక తమ పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యా విధానంలోకి వెళితే ఇంటర్ పరీక్షల్లో బైపిసి, ఎంపీసీలో ల్యాబ్ ద్వారా ప్రాక్టికల్స్ చేయవలసి ఉంటుంది. నల్లగొండ జిల్లాలోని కొన్ని కళాశాలలో ఎటువంటి ప్రాక్టికల్స్ లేకుండానే ఇంటర్ విద్యార్థులకు పూర్తి మార్కులు వేస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్నారు. ప్రభుత్వా నియమాల ప్రకారం పేరెంట్స్ కమిటీ, ఫీజుల పట్టికను గాలికి వదిలి 2 లక్షలు, మూడు, ఐదు లక్షలు ప్రత్యేక ప్యాకేజీలు అంటూ తల్లిదండ్రుల స్థాయిని బట్టి దోపిడీకి తెరతీస్తున్నారు. విద్య పేరుతో ఇంత దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు కూడా చేయక పోగా వారి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. కార్పొరేట్ కళాశాలలు తమ అంగ బలం, అర్థబలంతో అధికారులకు మామూళ్లు చేరవేస్తూ లేక అధికార బలంతో అణగ తొక్కుతూ విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో జరుగుతున్న ఈ దోపిడీపై విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా సంబంధిత కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రత్యక్ష కార్యాచరణలోకి దిగుతామని హెచ్చరిస్తున్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు అవగాహన తప్పనిసరి..**

పదవ తరగతి నుండి ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు ఏ రంగం వైపు మొగ్గుచూపుతారు. వారి సామర్థ్యాన్ని బట్టి ఆ భవిష్యత్తు నిర్ణయమై ఉంటుంది. ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యపై అవగాహన కలిగి ఉండి తమ పిల్లల భవిష్యత్తు కోసం ఉన్నత విద్యావంతుల సలహాలు తప్పనిసరిగా తీసుకొని తీర్చిదిద్దే విధంగా అవగాహన పెంచుకోవాలి. కార్పొరేట్ సంస్థల వలలో పడి జెబులు ఖాళీ చేసుకోకుండా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని విద్యావంతులు సూచిస్తున్నారు. ఏదేమైనా నల్గొండ జిల్లాలోని కార్పొరేట్ విద్యాసంస్థల మాయాజాలం పై తప్పనిసరిగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**51 ప్రైవేటు కళాశాలలు...**

నల్గొండ జిల్లా వ్యాప్తంగా 1483 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో హై స్కూల్ లు 229 ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు సుమారు 800 ఉన్నాయి. కళాశాలల విషయానికి వచ్చేసరికి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మొత్తం 136 ఇంటర్ కళాశాలలు ఉన్నాయి. అందులో 13 ప్రభుత్వ, 72 గురుకుల, మోడల్ స్కూల్ కళాశాలలు, 51 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి.

### స్పందించని డిఐఈఓ...

ఇంటర్ లో ముందస్తు అడ్మిషన్లపై వివరణ కోరేందుకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

### రోజుకు ఐదు నుండి పది సార్లు ఫోన్లు...

**(పదవ తరగతి విద్యార్థిని తండ్రి, నల్గొండ)**

మా అమ్మాయి పదవ తరగతి చదువుతుంది. ఇంటర్ లో వారి కళాశాలలో జాయిన్ కమ్మని నల్లగొండలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలల నుండి ఎన్నోసార్లు ఫోన్లు వచ్చాయి. ఇప్పటికీ ప్రతిరోజు ఐదు నుండి పది సార్లు ఫోన్లు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అడ్మిషన్ల సమయం కాదు అని చెప్పిన వినడం లేదు. ఒక్కసారి కళాశాలను విజిట్ చేయండి. ఆల్రెడీ అడ్మిషన్లు జరుగుతున్నాయి సార్.. మీ పాపని కూడా మా కళాశాలలో జాయిన్ చేయించండి అని ఒత్తిడి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలా దోపిడీ జరుగుతుంటే, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతూ ఉంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు.?

## బరాకతి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి ఎన్నిక



**మునగాల ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి):**-మునగాల మండలం భార్య బరాకతిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జిల్లేపల్లి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మునగాల మండల అధ్యక్షుడు తక్కెళ్ళపాడు సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్ బాయ్ ఆదేశానుసారం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ కలాం, ప్రధాన కార్యదర్శిగా గోవింద నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండవ సైదులు, కోశాధికారిగా ముద్రబోయిన శ్రీకాంత్, కార్యదర్శిగా భతూల కిరణ్, సహాయ కార్యదర్శిగా షేక్ జానీ పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రవి, నాగన్న, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బహిరంగ సభను జయప్రదం చేయండి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం సిపిఎం జిల్లా క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాటి నుండి నేటి వరకు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందని అన్నారు. పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, గీసేవారికి చెట్టు కావాలని, వెట్టిచాకిరి పోవాలని బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని అన్నారు. నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని, ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం, గోదావరి జలాల సాధన కోసం, ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ సభలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్

-పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కూ శంకుస్థాపన.


-మునగాల మండలం

మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య.



**మునగాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):**-మునగాల మండలంలోని తాడువాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆరు పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడానికి మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామాన్ని పైలెట్ గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. భాగంగా ఇందిరమ్మ ఇల్లుల లబ్దిదారుల యొక్క ఇంటి నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాన్ని మునగాల మండల మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి పాపయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మాతంగి బసవయ్య, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, యువజన నాయకులు సోమపంగు గోపి జిల్లేపల్లి శ్రీను, జిల్లెపల్లి గురుస్వామి, జిల్లెపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి)** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గోదుమల సోమయ్య కుమార్తె వివాహం రామన్నపేటలోని స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట వెల్లంకి మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్, కనతాల భాస్కర్ రెడ్డి, జెల్లా వెంకటేష్, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, తాటిపాముల లింగస్వామి,తాటిపాముల కిరణ్,దేవరకొండ ఉపేంద్ర చారి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామన్నపేట ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి)**రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994-1995 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన, ప్రస్తుత ఉపాధ్యాయులైన లక్ష్మి నరసింహారావు, పద్మయ్య, చంద్ర శేఖర్ రెడ్డి, తవుటం భిక్షపతి, కౌసల్య, నరహరి, వెంకయ్య, జనార్దన్, రజాక్, కృష్ణమూర్తి లను సార్ ఘనంగా సత్కరించారు. ఈ సమయంలో పూర్వ విద్యార్థులు దొంత వెంకటేష్, సింగనబోయిన రామస్వామి, సబ్బం నరేందర్, పబ్బునారాయణ, రవ్వ వెంకటేశం, సింగరావు నరసింహ, ఎర్వ వీరేశం, కాటేపల్లి అశోక్, ఎర్రం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం నాడు టిపిటిఎఫ్ సంఘం కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి,సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు,మంత్రులు,అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి,పదోన్నతులు,ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు.తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్,కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు.గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్ సి ఇస్తామంటె 30% సాధించడంలో తాను ప్రధాన పాత్ర పోషించానని అన్నారు.పాఠశాలలలో మరమ్మత్తులు,అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించినట్లు చెప్పారు.పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు.రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు.పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ రామ నరసయ్య టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు,పుప్పాల వీరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి,సిహెచ్ భిక్షం రాష్ట్ర కౌన్సిలర్,కే శ్రీనివాస్,జి వెంకటేశ్వర్లు,ఎం పూర్ణచంద్రరావు,ఎన్ సోమయ్య, ఎస్ అనిల్ కుమార్,జే యాకయ్య, పి శ్రీనివాసరెడ్డి,జి వెంకటయ్య,బి ఆడం,ఎన్ నాగేశ్వరరావు,బి రమేష్,సిహెచ్ రమేష్,కే పాండురంగ చారి,కే జ్యోతి,సిహెచ్ వీరారెడ్డి,బి పాపిరెడ్డి,ఏ జనార్దన్ రావు,సాంబయ్య,ఆర్ సీనయ్య,ఆర్ శీను,ఏ సీనయ్య,కరుణాకర్ రెడ్డి, దయాకర్,రాంజీ,ఆనంద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కరాటే ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

**విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తుందని**

**వివిధ జిల్లాల నుండి 1000 మంది విద్యార్థులు హాజర్**

**ఏపీ తెలంగాణ చిఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్ నర్సిరెడ్డి**

**నల్గొండ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో షోటోకన్ తెలంగాణ స్టేట్ వారియర్ కప్ ఛాంపియన్షిప్ ఫిబ్రవరి 23 ఉదయం 9 గంటలకు ప్రారంభించడం జరిగింది ముఖ్య అతిథిగా డివైస్ ఓ. నర్సిరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి కరాటే ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తుందని తెలియజేయడం జరిగింది ఏపీ తెలంగాణ చిఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్ నర్సిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ కరాటే విద్యార్థుల ప్రదర్శను ముఖ్య అతిథులు ప్రశంసించడం జరిగింది కటాస్ మరియు కుమిమితే పోటీలను పోటీలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ యూ శ్రీధర్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంకా కార్యక్రమంలో వివిధ జిల్లాల మాస్టర్లు కొల్లూరి నాగేష్, నాగార్జున సోములు, వంశీ ,నిఖిల్, పవన్ అఖిల్ ఆకాష్ లోకేష్ విశ్వనాథం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహా కుంభాభిషేకం..

**- సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరు**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వామనామలై పీఠాధిపతి సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు.మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య భక్తి శ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది. భక్తులు భారీగా తరలిరావడంతో ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమం యాదాద్రి ఆలయ మహిమను మరింత పెంచనుంది..













